పరిసరాలు శుభ్రంగా ఉండాలి

రామాయంపేట, ఆగస్టు 1: ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలు శుభ్రంగా ఉండాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం రామాయంపేటకు వచ్చిన అదనపు కలెక్టర్ ప్రభుత్వ శిథిల భవనాలను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు, టీచర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శిథిల భవనంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. అదనపు కలెక్టర్ వెంట డీఈవో రాధాకిషన్, ఎంఈవో నీల కంఠం, తహసీల్దార్ రజనీకుమారి తదితరులు ఉన్నారు.

శిథిలావస్థలో ఉన్న బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నాగరాజుకు సన్మానం

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 1: జిల్లా యువజన, క్రీడల అధికారిగా నాగరాజు మూడేండ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించారని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో స్పోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై నాగరాజు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడాలధికారిగా బాధ్యతలు చేపట్టిన దామోదర్‌రెడ్డిని స్వాగతించి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌రావు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, స్పోర్ట్స్ ఫౌండేషన్ ఫౌండర్ శివశంకర్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ చౌదరి, పీఈటీ అసోసీయేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస్‌రావు, స్పోర్ట్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయాలి

రామాయంపేట, ఆగస్టు 1: విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవం దక్కుతుందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు. గురువారం రామాయంపేటకు విచ్చేసిన విద్యాధికారి స్కూల్ కాంప్లెక్సు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి పాఠ్యాంశాలను బోధించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠం, సీఆర్పీలు ఆకుల రాజు, రవీందర్, సంతోశ్‌లు ఉన్నారు.

మాట్లాడుతున్న విద్యాధికారి రాధాకిషన్

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 1 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్ గజ్వేల్ బాలుర జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు బదిలీపై వెళ్తున్న అధ్యాపకుడు మధుసూధన్, జూనియర్ అసిస్టెంట్ సదియా సుల్తాన, ల్యాబ్ బాయ్ శ్రీనివాస్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.

బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

రామాయంపేట, ఆగస్టు 1: పట్టణంలోని హరిజనవాడలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్నేహబంధు లయన్స్ క్లబ్ అధ్యర్యంలో గురువారం 84 మంది విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దామోదర్‌రావు, పాఠశాల హెచ్ఎం రవీందర్‌గౌడ్, సాగర్, కందిమల్ల శ్రీనివాసరావు, అపర్ణ, యాదమ్మ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లతో పాఠశాల విద్యార్థులు

రెండోసారీ రుణమాఫీ.. బ్యాంకు చుట్టూ రైతులు

చిలిపిచెడ్, ఆగస్టు 1: మండలంలో రెండో విడుత రుణమాఫీ వివరాలు తెలుసుకోవడానికి చిట్కుల్ ఏపీజీవీబీకి ఖాతాదారులు గురువారం పెద్ద ఎత్తున తరలివచ్చారు. బ్యాంకు అధికారులు ఎస్సై షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో రైతులను బ్యాంక్ లోపలికి ఒక్కొక్కరిని టోకెన్ సహాయంతో పంపించారు. రూ.లక్షన్నర వరకు రుణమాఫీ జాబితాను ప్రకటించగా అర్హులమైనా పేరు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు మొదటి విడుతలో రుణమాఫీ అయిన రైతులకు డబ్బులు ఇవ్వలేదని బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారు. రైతులు టోకెన్ కోసం రాత్రి సమయంలో బ్యాంక్ వద్ద నిద్రిస్తున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఖాతాదారులతో కిటకిటలాడుతున్న చిట్కుల్ ఏపీజీవీబీ

రోడ్డు కోసం వాటర్ ట్యాంకు ఎక్కిన మాజీ చైర్మన్

పాపన్నపేట, ఆగస్టు 1: గ్రామ పంచాయతీకి రోడ్డు వేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాటర్ ట్యాంకు ఎక్కిన ఘటన గురువారం పాపన్నపేట మండల పరిధిలోని డాక్యాతండాలో జరిగింది. గ్రామ పంచాయతీలో రోడ్డు సౌకర్యం లేకపోవడంలో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ రవీందర్ నాయక్ గురువారం తండాలోని వాటర్ ట్యాంక్ పైకి వెళ్లి సమస్యను పరిష్కరించకుంటే ఇక్కడి నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ హీరాలాల్, తండా ప్రజలు నచ్చజెప్పి కిందకు రప్పించారు. పాపన్నపేట ఎస్సై నరేశ్ అక్కడికు వెళ్లి రెవెన్యూఅధికారులతో కలిసి ఇరువర్గాలను పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

వాటర్ ట్యాంకు ఎక్కిన మార్కెట్ కమిటీ మాజీ వైర్మన్ రవీందర్ నాయక్

మెదక్ మున్సిపాలిటీ : బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకొంటున్న పోలీసులు

నర్సాపూర్: సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నర్సాపూర్: మానవహారం చేపట్టి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

భగ్గుమన్న బీఆర్ఎస్

- సీఎం క్షమాపణలు చెప్పాల్సిందే..
- మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాస్తారోకో
- సీఎం, డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మ దహనం

మెదక్ మున్సిపాలిటీ : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, ఆగష్టు 1: నిండు సభలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎంకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకొని రాస్తారోకో విరమింప జేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ అంజనేయులు మాట్లాడుతూ.. సీఎం చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరినీ అవమానించడమే అన్నారు. వారు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ సందర్భంగా రహదారిపై ఇరువైపులా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, కిశోర్, జయరాజ్, మాజీ కౌన్సిలర్లు పేర్క కిషన్, మాయ మల్లేశం, చింతల నర్సింహులు, అంకం చంద్రకళ, గౌష్ ఖురేషి, సాధిక్ నాయకులు గడ్డమీది కృష్ణాగౌడ్, ప్రభురెడ్డి, సంగ శ్రీకాంత్, రాజు, గోవింద్, ఇస్మాయిల్, అజ్గర్ అలీ, మోచి కిషన్, నవీన్, కిరణ్, మధు, సంతోష్, విజయ్, పాజిల్ పాల్గొన్నారు.

తక్షణమే క్షమాపణ చెప్పాలి

నర్సాపూర్, ఆగస్టు 1 : సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు మహిళా ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ డిమాండ్ చేశారు. శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వారి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి మానవహారం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ అవమానం మహిళాఎమ్మెల్యేలకు మాత్రమే కాదని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి మహిళను అవమానించినట్టేనని అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎంలు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ యువ నాయకులు వాకిటి శశిధర్‌రెడ్డి, వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నయూమొద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్యం గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మాజీ జడ్పీటీసీ బాబ్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, మాజీ ఎంపీపీలు మంజులాకాశీనాథ్, నర్సింహులు, హరికృష్ణ, రాజు నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, రమణాగౌడ్, రామాగౌడ్, నాయకులు సూరారం నర్సింహులు, షేక్ హుస్సేన్, శివకుమార్, ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్, జగదీష్, అమర్‌సింగ్, సంతోష్ మేఘమాల మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం

మాట్లాడుతున్న ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు హరికృష్ణ

శివంపేట, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణ అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఎంపీపీల పోరం జిల్లా మాజీ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ అన్నారు. గురువారం శివ్వంపేటలో ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ జడ్పీటీసీ రమేశ్ గౌడ్, హత్నూర మాజీ ఎంపీపీ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నరేందర్, రాజశేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్, రాజు గౌడ్ ఉన్నారు.

మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు

నిజాంపేట, ఆగస్టు 1: మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల వాంచ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల నందిగామ మాజీ సర్పంచ్ లద్ధ ప్రీతి, నిజాంపేట మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ సత్యనారయణ, బాబు ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింహులు, రమేశ్, మురళి, సుధాకర్, శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకోసం 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాలకు వేర్వేరుగా క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేశ్, కాలనీవాసులు ప్రభాకర్, ప్రభాకర్ బాబు, చిన్నభూషణం, స్వామి, రాజు, లక్ష్మణ్, గంగరాం, రాజు ఉన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

పెద్దశంకరంపేట, ఆగస్టు 1 : ఎస్సీ ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీజేపీ మండల అధ్యక్షుడు కోనం విఠల్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాశ్, అశోక్, శ్రావణ్, కృష్ణ, శ్రీహరి, తదితరులు ఉన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

రామాయంపేట, ఆగస్టు 1: సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు పాతూరి రాజు, లద్ద నర్సింహులు మాదిగ, మల్యాల కిషన్‌లు పేర్కొన్నారు. గురువారం రామాయంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జాన్, స్వామి, సిద్ధిరాములు, రాజు చంద్రం పాల్గొన్నారు.

50పండ్ల పోరాట ఫలితమే..

నర్సాపూర్, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా. 50 ఏండ్ల పోరాటం తర్వాత సాధించిన విజయం. ఈ తీర్పుతో అనేక మందికి ఉద్యోగాలు, అడ్మిషన్లలో అవకాశాలు వస్తాయి.

– సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే, నర్సాపూర్ నియోజవకవర్గ

రైతు వేదికలో గ్రీవెన్స్ సెల్

నర్సాపూర్, ఆగస్టు 1: రుణమాఫీకి సంబంధించిన ఫిర్యాదుల కోసం నర్సాపూర్ పట్టణంలోని రైతువేదికలో గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేశామని మండల వ్యవసాయాధికారి దీపిక పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

పెద్దశంకరంపేట, ఆగస్టు 1: మండల కేంద్రంలో గురువారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి మాట్లాడుతూ.. వాహనాలు నడిపేవారు సరైన ధ్రువపత్రాలు లేకుండా తమ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నంబర్ ప్లేటు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సై విఠల్, తదితరులు ఉన్నారు.

మెరుగైన ఫలితాలకు కృషి

రామాయంపేట, ఆగస్టు 1: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలకు కృషి చేస్తానని ప్రిన్సిపాల్ హిమజ్యోతి పేర్కొన్నారు. గురువారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్ బాధ్యతలను చేపట్టి విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు లెక్చరర్లు సహకరించాలన్నారు.

కూలీ అదృశ్యం

అల్లాదుర్గం, ఆగస్టు 1 : పని కోసం వెళ్లిన కూలీ అదృశ్యమైన ఘటన టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మండల పరిధిలోని చల్లపల్లికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి వ్యవసాయ పనుల నిమిత్తం ఉత్తరప్రదేశ్ కు చెందిన ముఖేష్ ద్వారా గత నెల 5న 16 మంది వ్యవసాయ కూలీలను తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారు. ఈ క్రమంలో జూలై 9న కూలీలందరూ పనికి వెళ్లగా, రామరథన్ (35) వారితో కలిసి వెళ్లలేదు. తర్వాత పనికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. అతని కోసం వెతికినా ప్రయోజనం లేక పోవడంతో ఉత్తరప్రదేశ్ లోని కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా రాలేదని చెప్పారు. దీంతో విష్ణువర్ధన్ రెడ్డి గురువారం టేక్మాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే ముఖ్యం

మెదక్‌రూరల్, ఆగస్టు 1: బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో ముఖ్యమని ఏసీడీపీవో వెంకటరమణమ్మ అన్నారు. తల్లి పాల వారోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మెదక్ జిల్లా కేంద్రంతోపాటు మండలంలోని మాచవరం, ఆయా అంగన్‌వాడీ కేంద్రల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సంతోషి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మాధవి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు జయశ్రీ, బాలమణి, పంచాయతీ కార్యదర్శి రమేశ్ ఉన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, ఆగస్టు 1 : మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల అధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అరుణ, అంగన్‌వాడీ టీచర్లు మణెమ్మ, రేణుక, పంచాయతీ కార్యదర్శి నర్సింహులు, ఆశ వర్కర్లు అనిత, లక్ష్మి, బాలమణి, విద్యార్థులు ఉన్నారు.

తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

పెద్దశంకరంపేట, ఆగస్టు 1: తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం పెద్దశంకరంపేటలో పూసలగల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరళ, తదితరులున్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట, ఆగస్టు 1: ప్రతీబిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ సంతోష అన్నారు. గురువారం శివ్వంపేట అంగన్ వాడి కేంద్రం లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

చిలిపిచెడ్, ఆగస్టు 1 : తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివని సూపర్‌వైజర్ సంతోషీమాత అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం నుంచి వారం రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

మెదక్‌రూరల్ : తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న ఏసీడీపీవో వెంకటరమణమ్మ

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, ఆగస్టు 1 : చిన్నశంకరంపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు అంజమ్మ, టీచర్ నాగరాణి పాల్గొన్నారు.

బాచారంలో..

పాపన్నపేట, ఆగస్టు 1 : మండల పరిధిలోని బాచారంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, టీచర్లు మంగ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం సరికాదు

చిలిపిచెడ్, ఆగస్టు 1: అసెంబ్లీలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డిలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలు తాజా మజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీదుర్గారెడ్డి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల సీఎం వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

మెదక్ మున్సిపాలిటీ, ఆగష్టు 1: ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాల గడువు ఆగష్టు 28 వరకు పొడిగించినట్లు ఇంటర్ నోడల్ జిల్లా అధికారి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కళాశాలతో పాటు గురుకుల కళాశాలలు, ప్రైవేట్ కళాశాలలకు గడువు వర్తిస్తుందన్నారు. విద్యార్థులు గుర్తింపు ఉన్న కళాశాలల్లోనే ప్రవేశాలు పొందాలని సూచించారు.

7 నుంచి సామాజిక చైతన్య దీక్షలు

నిజాంపేట, ఆగస్టు 1: జాతీయ స్థాయి డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఢిల్లీలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరుగనున్న సామాజిక చైతన్య దీక్షలను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు చంద్రం, సంజీవ్ కోరారు. గురువారం ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను నిజాంపేటలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమాలకు మాల సోదరులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు సభ్యులు ఎల్లం, బాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపేట, ఆగస్టు 1: మండలంలోని నగరం గ్రామానికి చెందిన యాదగిరి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ మోహన్‌నాయక్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గేమ్‌సింగ్, సుభాశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాలకు ఆర్టీసీని వినియోగించుకోవాలి

మెదక్ అర్బన్, ఆగస్టు 1: విహార యాత్రలు, పెండ్లిళ్లు, శుభకార్యాలకు టీఎస్ ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం బస్సులను అద్దెకు ఇచ్చేందుకు మెదక్ డిపో సిద్ధంగా ఉందన్నారు. పూర్తి వివరాలకు 7780775815, 7382830420 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

తపాలా శాఖలో పొదుపు పథకాలు

పెద్దశంకరంపేట, ఆగస్టు 1 : ప్రజల అవసరాలకు అనుగుణంగానే తపాలా శాఖలో మంచి పొదుపు పథకాలు ఉన్నాయని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ మురళికుమార్ సూచించారు. గురువారం మండల పరిధిలోని టెంకటి బ్రాంచి పోస్టాఫీస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్రాంచి పోస్టాఫీస్‌లో రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ విజయ్‌కుమార్, మురళీ తదితరులున్నారు.

గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

నర్సాపూర్, ఆగస్టు 1: మండల పరిధిలోని నారాయణపూర్ శివారులోని తెలంగాణ బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 5నుంచి 9వ తరగతి, కళాశాలలో ప్రథమ సంవత్సరం (సీఈసీ, హెచ్ఈసీ)లో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ లలితాదేవి తెలిపారు. ఆసక్తి ఉన్న గిరిజన విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 9న నారాయణపూర్ పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 8333925388 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

బస్సులో రూ.50 వేల చోరీ

పెద్దశంకరంపేట, ఆగస్టు 1: సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం నగధరకు చెందిన చాకలి మల్లయ్య గురువారం ఆర్టీసీ బస్సులో రూ.50వేల నగదు పోగొట్టుకున్నాడు. బాధితుడి కథనం ప్రకారం హైదరాబాద్‌లో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించే మల్లయ్య గురువారం సాయంత్రం నాగధర నుంచి హైదరాబాద్ వెళ్తూ మార్గమధ్యలో ఉన్న పెద్దశంకరంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో దిగి సంగారెడ్డి బస్సు ఎక్కాడు. అల్లాదుర్గం వెళ్లే సరికి తన దగ్గర ఉన్న రూ.50 వేలు నగదు కనిపించక పోవడంతో అక్కడే బస్సు ఆపి తనిఖీ చేశారు. నగదు దొరకక పోవడంతో బాధితుడు పేట ఠాణాను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి సన్మానం

మెదక్‌రూరల్, ఆగస్టు 1: మండల పరిధిలోని జానకంపల్లి పంచాయతీ కార్యదర్శి అశోక్ బదిలీ కావడంతో గురువారం మాజీ సర్పంచ్ ఆధ్వరంలో సన్మానించారు. అనంతరం ఇక్కడ పదవీ బాధ్యతలు చేపట్టిన లతకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంగమేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ దేవయ్య, దుర్గేశ్, వెంకటేశం, రవి, నందు, శ్రీధర్, కృష్ణ, వెంకట్ గౌడ్, టీచర్లు గీత, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు మెరుగైన నైపుణ్యాలు సాధించాలి

కొల్చారం, ఆగస్టు 1: విద్యార్థులు మెరుగైన నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో నీలకంఠం అన్నారు. నేషనల్